నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం సెప్టెంబర్ 22, 2023 www.navatelangana.com
1

ఓటు యంత్రాలపై న్యాయ అవగాహన సదస్సు



నవతెలంగాణ -హన్వాద

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటు యంత్రాలపై వీవీ పేట్ల గురించి గురువారం సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి న్యాయవాదులు, తహసీల్దార్ కృష్ణ నాయక్ వీవీ పేట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనము వేసే ఓటు సక్రమంగా వినియోగించ బడుతుందా వీవీ పేట్ల ద్వారా చూడొచ్చన్నారు. అనంతరం ధరణి సంస్థలో పని చేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ ,ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,నాయకులు జంబులయ్య యాదయ్య ,న్యాయవాదులు రఘు పలువురు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- హన్వాద

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ని ప్రేమ సముద్రం చెరువు లో గురువారం వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బువ్వి బాలయ్య (32) అనుమనాస్పదంతో మృతి చెందినట్లు ఎస్సై రవి నాయక్ తెలిపారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

- అంగన్వాడీ కార్యకర్తల నిరసన సమ్మె 11వ రోజు
- కురుమూర్తి బైండోవర్ పై ఖండన



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడి ఉద్యమానికి నాయకత్వం వహించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పోలీసులు అరెస్టు గురువారం చేసి తహసిల్దార్ నాగార్జున ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, రాష్ట్ర నాయకులు కే గోపాల్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేశారని ధర్నాకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి నీ ఎలా అరెస్టు చేస్తారని వారు ప్రశ్నించారు. గత 11 రోజులుగా అంగన్వాడీల సమస్యలపై సమ్మె జరుగుతుంటే ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ, టిఆర్ఎస్ ప్రభుత్వ అనుబంధ సంఘమైన టీఎన్జీవో బిఆర్టీయూలను ఉ సి గొలుపుతూ సమ్మె విచ్చినన్నికి పాల్పడుతూ అప్రప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మరోవైపున దేశంలోనే ఎక్కువ జీతాలు ఇస్తున్నట్లు అబద్ధ ప్రకటనలు చేస్తున్నారని ,దేశంలోనే ఆరవ స్థానంలో జీతాలు ఇస్తున్నారని దానిని కప్పిపుచ్చే అబద్ధ ప్రకటనలతో ప్రచారాలకు పాల్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.దేశంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు అధిక జీతాలు తీసుకుంటున్నా రాష్ట్రం తెలంగాణ అని వారు విమర్శించారు. తక్షణము ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు .బుధవారం రోజు కలెక్టరేట్ల ముందు పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు వారు అభినందనలు తెలిపారు. శుక్ర శనివారం రోజు కలెక్టరేట్ల ముందు రిలే నిరక్షన్స్ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

జడ్చర్ల: జడ్చర్ల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 11వ రోజులో భాగంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై నిర్బంధాన్ని ఆపివేయాలని అంగన్వాడీలను బెదిరిస్తూ కేంద్రాల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమైన చర్య అని , వారు సమ్మెలో ఉంటే ప్రభుత్వం కావాలని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ లకు పది లక్షల రూపాయలు ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ విరమణ వయస్సు65 సంవత్సరాలు కాకుండా 60 సంవత్సరాల మాత్రమే ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, మహేశ్వరి, రాజ్యలక్ష్మి, కవిత, పద్మ మాణిక్యమ్మ, రాధ, మణెమ్మ సుధారాణి ,పరమేశ్వరి, నిర్మల, సావిత్రి, లక్ష్మమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి అరెస్టును కేవీపీఎస్ ఖండన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడీ టీచర్ల హక్కుల కోసం పోరాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తిని అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత 11 రోజులుగా చేస్తున్న సమ్మె పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణం అనే వారు అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న వారిని నిర్బంధాలకు గురిచేయడం మంచిది కాదని వారు తెలిపారు. ఇప్పటికైనా ఈ అక్రమ అరెస్టులు కేసులు మానుకోవాలని హితవు పలికారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం

- పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్వాతంత్ర్య సమరయోధులు, తొలితరం తెలంగాణ పోరాట నాయకులు, తెలంగాణ ఉద్యమ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు అన్నారు. గురువారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రముఖపాత్ర పోషించారన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన మహానేత అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ కోసం తన తుదిశ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని బాపూజీ పోరాటస్ఫూర్తిని కొనియాడారు. తాను ఉంటున్న జలదృశ్యాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి ఉచితంగా స్థలాన్ని దానం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. సెప్టెంబర్ 27 న రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కట్టా రవికిషన్ రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం కార్యానిర్వాహక అధ్యక్షులు అప్పం అనంతరాములు, కార్యదర్శి బిజ్జ శంకర్, నాయకులు సూర ప్రతాప్, కొంగరి సత్యనారాయణ, దాసు వేంకటేష్, జన్ను వేంకటేష్, బోగం శివాజీ, టీపోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు పల్లాటి బాలరాజు, కడదాసు సత్యనారాయణ, బాలకృష్ణ, యువజన సంఘం నాయకులు కొంగరి వేంకటేష్, కోడి రాజశేఖర్, నీలి కిశోర్, కోడి సుకుమార్,వింజపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మావతి కాలనీలోని అయ్యప్పగుట్టపైగల శ్రీ శివమార్కండేయ దేవాలయ ప్రాంగణంలోని జిల్లా కార్యాలయంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

..విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

గురువారం తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం కార్యానిర్వాహక అధ్యక్షులు అప్పం అనంతరాములు, కార్యదర్శి బిజ్జ శంకర్, నాయకులు సూర ప్రతాప్, కొంగరి సత్యనారాయణ, దాసు వేంకటేష్, జన్ను వేంకటేష్, బోగం శివాజీ, టీపోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, పల్లటి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ- హన్వాద

మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిరసన చేశారు ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను గతంలో ధర్నాలు చేసిన ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు అందుకోసమే మళ్లీ సమ్మె చేయడం కోసం నిరసన వ్యక్తం చేశామని అన్నారు అక్టోబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్ర మం ఉంటుందని అన్నారు సమ్మె నోటీసులు ప్రభుత్వ అధికారులకు అందిం చడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికుల సంఘం కార్యదర్శి ధర్పల్లి బాలకృష్ణయ్య పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ మహమ్మదాబాద్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామం లొ చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కురువ్వ రామయ్య ఇంటి నుంచి గొర్రెల మంద కాడికి ఉదయం బయలుదేరి పోతున్న సమయంలో కుల్కచర్ల మండలం పుట్టపహడ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైకు పైన నంచర్ల గేటు వైపు వెళ్తుండగా గాదిర్యాల్ గేట్ సమీపంలో,వేనకాల నుండీ ఢీ కొట్టింది క్షేత్రగ్రతుని 108 అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించినట్లు తెలిపారు.

మిని డీఎస్సీ కాదు మేఘా డీఎస్సీ వెయాలి

- డీఎస్సీ అభ్యర్థుల ఆందోళనకు ఎస్ఎఫ్ఐ మద్దతు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తొమ్మిది ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు మినీ డీఎస్సీ కాదు మెగా డీఎస్సీ వేయాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మెట్టుగడ్డలోని గ్రంథాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా 13, 500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి, నేడు మాట మార్చారని వారు ఆరోపించారు. మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించి పరీక్షలన్నీ, ఆన్లైన్ పరీక్ష వద్దని ఆప్ లైన్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మద్దతు ప్రకటిస్తూ పరీక్ష ఫీజు లేకుండ దరఖాస్తు తీసుకోవాలన్నారు. పరీక్ష తేదీని పొడిగించాలని వారు డిమాండ్ చేశారు. కేవలం 5089 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమని ఆరోపించారు.రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదో న్నతులు ఇస్తున్నందు వల్ల వేలాది క్యాడర్ ల పోస్టులు ఖాళీ అవుతున్నవి వాటిని కుడా కలిపి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే 'గర్భిణులు ఆరోగ్యం'



నవతెలంగాణ- మహమ్మదాబాద్

ప్రతి గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లితో పాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ మల్లమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నాయపల్లి గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు,ఆరునెలలు నిండిన పిల్లలకు పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.పౌష్టికాహారం ద్వారా తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రమంలో గ్రామ సర్పంచ్ మధులత, ఏఎన్ఎం కవిత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే 20 నుంచి సమ్మె

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలోని ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 25 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం పెంచి ఇవ్వాలని సమాన పనికి సమాన హక్కులు కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, రేఖ, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- రైతులు పండించిన అన్ని రకాల పంటలు గిట్టుబాటు ధర కల్పించాలి
- ఏకకాలంలో రైతుల అన్ని రకాల రుణాలు బాధ్యత చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా సదస్సులో రైతు వసాయ కార్మిక సంఘాల నాయకుల డిమాండ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు హామీని ని నిలబెతట్టుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏకకాలంలో రైతుల రుణాలు మొత్తం మాఫీ చేయాలని .రైతు.వసాయ కార్మిక సంఘాల నాయకులను డిమాండ్ చేశారు .గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , రైతు కూలి సంఘం జిల్లా నాయకులు సిహెచ్ రామచందర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం రైతులను సర్వనాశనం చేసేటటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. వాటి రద్దు కోసం జరిగిన పోరాటంలో 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. దేశ రాజధాని చుట్టుముట్టు రహదారులను దిబ్బందించి 14 నెలల పాటు జరిగిన పోరాటాల్లో కేంద్ర ప్రభుత్వం.దిగివచ్చి రైతు చట్టాలను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. దినికి తోడు దొడ్డిదారిన విద్యుత్ చట్టాన్ని తీసుకువచ్చి .పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని యోజనలో ప్రభుత్వం ఉందన్నారు. కార్మిక చట్టాలను ఎవరైనా చేసి వాటి స్థానము కార్మిక చట్టాలను ఎవరైనా చేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని మండపడ్డారు.కేంద్ర ప్రభుత్వం.రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలోసంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు వీరి పోరాటానికి సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్.ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు.పాల్గొని మద్దతు ప్రకటించారు. రైతుల్లో గోలీలు చేసే ప్రతి పోరాటంలో కార్మిక సంఘాలుగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్, ఉపాధ్యక్షులు హనుమంతు, తిరుమలగిరి రాములు, నాయకులు శివలీల నాగమ్మ,భాస్కర్, వెంకటయ్య, హనుమంతు, బాలయ్య, ఖాదర్ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం ?

- విద్యార్థినీలకు అస్వస్థత పలకరింపుల అత్యుత్సాహం
- సంఘటనలు జరిగినప్పుడే స్పందన
- ప్రభుత్వ అలసత్వం అధికారుల నిర్లక్ష్యం
- పోటీ పడుతున్న సోషల్ మీడియా
- సిగ్గుచేటు అంటున్న సీపీఐ(ఎం)





(ఫైల్ ఫోటోస్)

బల్మూరు : ఆశ్రమ పాఠశాలలో బాల బాలికల వసతి గృహాలు గురుకులాలు.. కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత జూనియర్ కళాశాలలో పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం పరిపాటిగా మారింది. ఇతర మార్గాలు లేని విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి సంఘటనలు జరిగిన ప్రతిసారి చేసేది లేక సర్దుకుపోతున్నారు. మా అంటే కొంతసేపు ఆందోళన చేస్తారు.. విరమిం చుకుంటారు. ఇంకోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని సంబంధిత అధికారులు ప్రభుత్వ ప్రతినిధులు హామీలు ఇస్తుం టారు. కానీ.. 'కనుక్కున్న పొట్ట బాధ'అంటూ తల్లి దండ్రులు పడే బాధ అర్థం చేసుకునేది ఎంత మంది.. ఆలోచించాలి' అంటూ నవతెలంగాణ కథనం.

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో మన్ననూర్ గ్రామంలో రెండు వారం రోజుల క్రితం గిరిజన ఆశ్రమ బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. ఈ విషయంలో అధికార పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌తో పాటు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మరియు ఇతర పార్టీల వారు నాయకులు అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి పలకరించేందుకు అత్యుత్సాహం చూపుతున్నారని బల్మూర్ సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులు విమర్శలతో నిండిపోతున్నాయి. అభం శుభం తెలియని చిన్నారి విద్యార్థులు ఇలాంటి అనుకొని అస్వస్థత సంఘటనల సమయంలో చదువు పట్ల విద్యార్థులు ఎంతగానో తల్లడిల్లి పోతారని పలువురు విద్యాభిమానులు యువకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎందరో విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చలగాటమాడుతుందని ప్రభుత్వ ఉదారత వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. విద్యార్థులకు అస్వస్థత అనారోగ్యం వంటి సందర్భాలలో మాత్రమే అధికారులు ప్రభుత్వం స్పందించి తరువాత ఎలాంటి పర్యవేక్షణ లేక చేతులు దులుపుకుంటూ వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అస్వస్థత అయింది మొదలు సోషల్ మీడియా వాట్సప్ లో ఒకరిని మించి ఒకరు పోటీ పడుతూ సమాచారాన్ని గ్రూపులలో పెడుతున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల వారు పరామర్శిస్తున్నారు అని.. మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఒక్క పాపకు హాని జరగనివ్వమని, కంటికి రెప్పలా కాపాడుతామని, ప్రత్యేక అంబులెన్సులో జిల్లా కేంద్రానికి తరలిస్తున్నామని.. ఎమ్మెల్యే కృషి అంటూ ఒక వర్గం వారు పొగడుతుండగా.. సీనియర్ వైద్యులు స్వయాన పరీక్షలు నిర్వహిస్తున్నారని విద్యార్థులకు ఆత్మస్థైర్యం భరోసా కలిగిస్తున్నారని విద్యార్థులకు ఇక ఏమీ కాదని తగిన మందులు రెఫర్ చేస్తున్నారని.. డాక్టర్ వంశీకృష్ణ సేవలు మరువలేనివని అంటూ వాట్సప్ నింపేస్తున్నారు. విద్యార్థినిలకు ఏం జరుగుతుందోనని తల్లిదండ్రులు ప్రజలు ఆందోళన చెందుతుండగా అధికార ప్రతిపక్ష పార్టీల వారు మాత్రం పిల్లల అస్వస్థతను రాజకీయానికి వాడుకుంటున్నారని ఇదెక్కడి సౌజన్యమని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన ప్రతిసారి అధికారంలో ఉన్న ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు చేపడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్‌నాయక్ మండల కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. ప్రభుత్వం తన ఉదాసీన వైఖరి వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇది విద్యార్థులకు జరుగుతున్న అన్యాయమన్నారు. మళ్లీ మళ్లీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటని నేరుగా ఆశ్రమ పాఠశాల చేరుకొని అక్కడి పరిస్థితులను పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని వారు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

అందరి సహకారంతోనే గ్రామాన్ని 'అభివృద్ధి '

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న.
- నీట మునిగిన శ్మశాన వాటిక..
- బోడ జానంపేట గ్రామ సర్పంచ్ గుడిసెల చంద్రకళ







నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని బోడ జానంపేట గ్రామ సర్పంచ్ గుడిసెల చంద్రకళ బుధవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ గ్రామంలో 120 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించినట్లు 105 ఇంకుడు గుంతలు నిర్మించినట్లు ఆమె తెలిపారు. గ్రామ పంచాయితీ భవనం గత పది సంవత్సరాల నుండి పిల్లర్లకే పరిమితమైన పంచాయతీ భవనం తన సొంత డబ్బులతో పంచాయతీ భవనం నిర్మిస్తున్నానని కేవలం పరిశ్రమ నుండి 7 లక్షల రూపాయలు పరిశ్రమ యజమాని ఇచ్చారని ఆమె తెలిపారు. పెద్ద రేవెళ్లి బీటీ రోడ్డు నుండి బుడజనంపేట కిలోమీటర్ వరకు బీటీ రోడ్డు జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో వివిధ పనులన్నీ పూర్తి చేసినట్లు సర్పంచ్ తెలిపారు. హరితహారం ఎస్సీ. ఎస్టీ కమిటీ హాల్ కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు. క్రీడా ప్రాంగణం కోసం స్థలం లెవెల్ చేసినట్లు సర్పంచి తెలిపారు. కేవలం స్మశాన వాటిక దుందిబివాగులో ప్రభుత్వ స్థలములో నిర్మించామని ప్రస్తుతం చేరి కూడా చెక్ డాం ఏర్పాటు చేయడంతో శ్మశాన వాటిక మునిగినట్లు ఆమె తెలిపారు. స్మశాన వాటిక మరమ్మతుల కోసం జిల్లా కలెక్టర్ ను వివిధ శాఖల అధికారులను రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అంద చెయ్యాలని శ్మశాన వాటికకు దారికి వెళ్లడానికి రోడ్డు మరవదు వేసుకుంటామని ఆమె అన్నారు. క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు శ్మశాన వాటికకు వాడుకుంటున్నారని ఆమె అన్నారు.

తుది జాబితా ఏర్పాట్లు సరిగ్గా ఉండాలి

- స్పెషల్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి నటరాజన్



నవతెలంగాణ- మదనాపురం

ఓటర్ల తుది జాబితాతో పాటు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని భీమా స్పెషల్ కలెక్టర్,దేవరకద్ర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజన్ అన్నారు.మండలంలోని ఆయా గ్రామాలను గురువారం సందర్శించి పోలింగ్ బూత్ లలో సౌకర్యాలను పరిశీలించారు.అదేవిధంగా మదనాపురం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మండలంలోని ఓటరు జాబితా వివరాలపై పర్యవేక్షణ చేశారు.పోలింగ్ బూత్ లతో పాటు,ఓటర్ల జాబితాలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని సూచించారు.పెండింగ్ లో ఉన్నవాటిని సరిచేయాలన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ అబ్రహాం లింకన్,డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి,కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్,హరీష్,అధికారులు పాల్గొన్నారు.

కొత్త పంట రుణాలివ్వడంలో జాప్యం చేస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరిక



నవతెలంగాణ వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయడం ద్వారా లబ్ధి పొందిన ప్రతి రైతు తిరిగి కొత్తగా పంట రుణాలు పొందేందుకు అర్హత కలిగి ఉన్నాడని వెంటనే రైతులకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ బ్యాంకు అధికారులను కోరారు వనపర్తి జిల్లా కేంద్రంలో ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ డెవలప్మెంట్ బ్యాంక్ బ్రాంచ్ బ్యాంకును ఆయన ఆకస్మికంగా సందర్శించారు బ్యాంకు మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్లతో పంట రుణాలకు సంబంధించిన మొత్తం రైతుల వివరాలు మాఫీ కాబడిన రైతుల జాబితాను పరిశీలించారు రెన్యువల్ చేయబడిన పంట రుణాల వివరాల పై సమీక్షించారు వనపర్తి అగ్రికల్చర్ డెవలప్మెంట్ బ్యాంకులో 1269 ఖాతాలలో 9 కోట్ల 86 లక్షల రూపాయలు రుణమాఫీ కింద బ్యాంకుకు అందాయని వీటిలో 899 మంది రైతుల ఖాతాలను రెన్యువల్ చేశామని ఎనిమిది కోట్ల రూపాయల ను కొత్త పంట రుణాలుగా అందించామని బ్యాంక్ అధికారులు తెలిపారు. పంట రుణం మాఫీ ద్వారా రుణం పూర్తిగా చెల్లించబడిన వారికి కొత్త రుణాలు ఇవ్వడంలో జాప్యం జరగడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు కొత్త రుణాలు పొందవలసిన వారి జాబితాను పరిశీలించి వెంటనే రుణాలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు పంట రుణాలు మాఫీ అయిన తర్వాత రైతుల అకౌంట్లు వినియోగంలో లేకపోవడం ఆధార్ అనుసంధానం కాకుండా ఉండటం వల్ల రుణమాఫీ కానీ ఖాతాలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎల్.డి.యం అమోల్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ వనపర్తి : వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్డు పై అడ్డంగా ఉన్నాన కరెంటు లైన్లను మార్చడం స్తంభాలు పాతడం, 11 కె.వి లైన్, ఎల్టిలైనుకు ఉన్నటువంటి గృహ, వ్యాపార, పరిశ్రమల వైర్లను కొత్తగా లాగిన వైర్ లకు కలపడం లాంటి పనులు చేపట్టనుండడంతో పట్టణంలోని ఖరీదు నీళ్ల ఏరియా లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టీఎస్ ఎస్పీడీసీఎల్ వనపర్తి టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ తులసి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిధిలో నుండి చౌడేశ్వరి దేవి టెంపుల్ వరకు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పానగల్ రోడ్, చౌడేశ్వర టెంపుల్ సైడ్, స్మశాన వాటిక, పీర్లగుట్ట, బంధర్ నగర్ ఏరియా లో విద్యుత్ సరఫరాలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. కనుక ఆయా ఏరియాలోని గృహ వ్యాపార, పరిశ్రమలకు సంబంధించిన వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

కుమ్మరి నరేందర్‌కి ఘన సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు



శాలివాహన సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి నరేందర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. గురువారం జిల్లా కేంద్రం మంత్రి నివాసంలో ప్రత్యేకంగా అభినం దించారు. పెబ్బేరు మండల శాలివాహన సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్య తలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సంఘం బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరే సంక్షేమ పథకాలు తమ సంఘానికి వర్తింపచేయాలని, మంత్రి కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాము పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డును దక్కించుకున్న ధీరజ్



మదనాపురం :మదనాపురం మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో మూడు రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడిని ఆ గ్రామస్తులు ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. మదనా పురంకి చెందిన మాధం శెట్టి భాస్కర్ కుమారుడు మాదం శెట్టి ధీరజ్ కుమార్ ఒక లక్ష ఇరవై వేల నూట పదహారు రూపాయలకు వేలం పాట పాడి వినాయకుడి లడ్డును కైవసం చేసుకున్నట్లు గ్రామస్తులు వివరించారు. అర్చకులు,గ్రామ పెద్దలు పూజల అనంతరం లడ్డును ధీరజ్ కి అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

వీపనగండ్ల : సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వరం లాంటిదని బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన గంగాధర్ 24000, ఎల్లమ్మకు 20000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు వారు అనారోగ్యాలకు గురి కావడంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తీసుకెళ్లగా దృష్టికి తీసుకెళ్లగా మంజూరు చేయడం జరిగిందన్నారు ఈ ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షులు కోదండం నాయకులు బుసిరెడ్డి భాస్కర్ రెడ్డి గాలన్న ఇతరులు పాల్గొన్నారు

ఆరోగ్యం పై అవగాహన

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో పి హెచ్ ఎస్ సి పరిధిలోని గురువారం రోజున రేవల్లి కేజీబీవీ స్కూల్ మరియు బండరాయిపాకుల స్కూలు, గోపాల్ పేట్ కేజీబీవీ యందు వైద్య సిబ్బంది మానసిక ఆరోగ్యం పై " డాక్టర్ సబ్రిన్ " మేడం అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ సబ్రిన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరు కూడా ఎలాంటి మానసిక ఆందోళన గురి కావద్దని, ఒత్తిడి వల్ల ఆందోళన కింద కూడదని, జ్ఞాపక శక్తి సమస్యలతో, పరీక్షల భయం ఒంటరితనం క్రుంగుబాటు సమస్యలు ఉన్నవారు వాటిని ధైర్యంగా ఉపాధ్యాయులకు తల్లిదండ్రులతో స్నేహితులకు తమ సమస్యలపై చెప్పుకొని పరిష్కరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెలి మానస్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మీ సమస్యలకు ఉచిత సరైన పరిష్కారం పొందగలరని తెలిపారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దీప్తి, వైద్య సిబ్బంది డాక్టర్ శివ లీల, మధుబాబు, శివ, జ్యోతి, లక్ష్మి, ఉమాదేవి, బాలకృష్ణమ్మ, కళాశాల ఉపాధ్యాయులు,ఆశకార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా టీచర్ ను అవమానించడం తగదు

నవతెలంగాణ - ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో దళిత ఎస్సి మహిళా టీచర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వాట్సాప్ పెడుతున్న వారి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని వివిధ ప్రజా, దళిత సంఘాల నాయకులు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి ప్రకటన నందు మహిళా టీచర్ ను అవమానించడం సరైన పద్ధతి కాదన్నారు .గ్రామంలో ఇప్పటికే చాలాసార్లు దళితులను అవమానించడం జరిగింది .ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సంఘటన దురదృష్టకరమనీ వారు పేర్కొన్నారు.ప్రకటనలో వనపర్తి జిల్లా దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు జూరాల చిన్న నరసింహులు, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి అజయ్, డిహెచ్ పి హెచ్ జిల్లా కార్యదర్శి రవీందర్, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ శెట్టి, హెూలియ దాసరి జిల్లా నాయకులు లింగన్న, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి సిరాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష, ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్, అమరచింత మండల కార్యదర్శి అబ్రహం తదితరులు పేర్కొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం.,

నవతెలంగాణ - ఆత్మకూర్

:అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం వివిధ కాలనీలోని మహిళలకు స్వచ్ఛత సేవ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టన్ను చెరుకు కు 3000 ఇవ్వాలి

నవతెలంగాణ - ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని నందిమల్ల క్యాంపు నందు గురువారం రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వచ్చే నెల 19న జనరల్ బాడీ సమావేశం నిమిత్తం యాజమాన్యానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే. రాజన్న ,ఉపాధ్యక్షులు వాసారెడ్డి, ఆంజనేయులు, సహాయ కార్యదర్శి కె నారాయణ, జీ రవి, ఎం వెంకటేశ్వర్ రెడ్డి ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో జాప్యం ఉండొద్దు : మంత్రి

వనపర్తి : అభివృద్ధి పనులలో జాప్యం ఉండవద్దని ఉండదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 29న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ , పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో వనపర్తి కలెక్టరేట్ లో అభివృద్ధి పనుల ప్రగతి - క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల మీద అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు. బుగ్గపల్లి తండా నుండి మిషన్ భగీరథ ప్లాంట్ వరకు రహదారి నిర్మాణం వెంటనే పూర్తి కావాలన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం, నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో భవిష్యత్ లో ఫిర్యాదులు ఉండొద్దన్నారు. బీటీ రహదారుల మీదకు నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కోట్ల రూపాయల రహదారులు నీటి లీకేజీల మూలంగా దెబ్బతింటున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ ఇంటర్ లింక్స్ వెంటనే పూర్తిచేయాలన్నారు. చింతల హనుమాన్ రహదారి, గాంధీ చౌక్ నుండి రామా టాకీస్ వరకు ప్యాచ్ వర్క్ లు వెంటనే పూర్తికావాలన్నారు. ఆర్ %డ% ఆర్ సెంటర్లలో తాగునీటి పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. పెబ్బేరులో ఇండ్ల మధ్యన ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన తండాలకు మంజూరైన బీటీ రహదారుల నిర్మాణానికి తీసుకోవాల్సిన పనులపై దృష్టిపెట్టాలన్నారు.జిల్లా కేంద్రానికి మంజూరైన రూ.15 కోట్ల రహదారులను వెంటనే చేపట్టాలన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,



మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పాల్గొన్నారు.

వనపర్తి : రాష్ట్రంలో ప్రజలందరికీ సమాంతరంగా సంక్షేమం అభివృద్ధి అందిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్దిదారులకు రూ.42.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి, వారితో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో దేశంలో అగ్రస్థానంలో తెలంగాణ ఉందన్నారు.. పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని, కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని ఈ సందర్భంగా ప్రజలను మంత్రి కోరారు.

బీఆర్ఎస్ తోనే రాష్ట్రాభివృద్ధి

బిఆర్ఎస్‌తోని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో రేవల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు వార్డు మెంబర్ కాళ్ల బచ్చమ్మ, మండల యువజన ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శివ కాశి, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు సిద్ధు, బోర్ల సుబ్బయ్య, బీజేపీ నేత ప్రవీణ్ తదితరులు 55 మందికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. 48 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ సాగునీళ్లు, తాగునీళ్లు ఇవ్వకుండా పాలమూరును వల్లకాడు చేసిందన్నారు. ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలే శరణ్యమయ్యాయన్నారు. 10 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నదన్నారు. అధికారం కోసమే కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రకటిస్తున్నదన్నారు. 9 ఏళ్లలో తెలంగాణ స్వరూపం సంపూర్ణంగా మారిపోయిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో తెలంగాణ సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేంద్రీయ ఉత్పత్తుల నిర్ధారణ కమిటీ సభ్యులు దొడ్ల రాములు, వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, జడ్పీటీసీ భీమయ్య, బీఆర్ఎస్ నేత శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వాజిద్ కుటుంబానికి అండగా ఉంటాం : మంత్రి

నవతెలంగాణ వనపర్తి : అకాల మరణం చెందిన యువకుడు వాజిద్(35) కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన వాజిద్ (35) భౌతికఖాయానికి మంత్రి గురువారం రాత్రి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులంతా ధైర్యంగా ఉండాలని సూచించారు. మంత్రి వెంట వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్

నవతెలంగాణ - మదనాపురం

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను అవహస్యం చేస్తుందని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గురువారం సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ముఖ్య అతిథిగా జబ్బార్ హాజరై మాట్లాడారు. బిజెపి తొమ్మిదేండ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారని అందుకు విపరీతమైన ధరలు పెరగడం,మహిళా బిల్లు అంటూ దశాబ్ద కాలంగా నిలిపివేయడం, ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఉన్న ఉద్యోగులను తొలగించడం, గ్యాస్ ధరలు పెరుగుదల వంటి కారణాలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు.పోరాడి సాధించుకున్న చట్టాలకు కూడా తూట్లు పొడవడం నరేంద్ర మోడీ నైజం అని ఎద్దేవా చేశారు.ప్రజలను మభ్యపెడుతూ చట్టాలను అనగతొక్కుతూ జమీలిపై ద్యాస మళ్లిన కేంద్ర ప్రభుత్వం పట్ల అందరూ చైతన్య వంతులు కావాలన్నారు.సంఘ పరివార్ శక్తులన్నీ కలిసి దేశాన్ని పాలించెందుకు కుట్రలు పన్నాయని గుర్తు చేశారు.పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆర్థిక అసమానతలలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం బిజెపికి



అనుకూలంగా వ్యవరిస్తుందండటం హాస్యాస్పదమన్నారు. పేదల భూములను లాకుంటూ కార్పొరేట్లకు వమ్ము కాయడం సిగ్గుచేటన్నారు.ఈ ప్రభుత్వాల హయాంలో నిరుద్యోగం పెరిగి, ఉపాధి లేక ఎంతో మంది ప్రజలు విలవిలలాడుతున్నారని సూచించారు. నియంతృత్వ దోరణి పోవాలంటే ప్రజలను ఐక్యం చేయాలన్నారు. దేశ సమగ్రత అభ్యున్నతికి పోరాటాలు చేస్తూ అధ్యయనంతో పాటు చైతన్య పరచి ప్రజా సంఘాలతో పాటు పార్టీని నడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదనాపురం మండల కార్యదర్శి ఎస్ రాజు,పెబ్బేర్ మండల కార్యదర్శి మండ్ల రాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి,నాయకులు వెంకట్రాములు, విష్ణు,వెంకటేష్, చెన్నయ్య, చిరంజీవి, మనివర్ధన్,సత్యన్న,భీమేష్,మాసన్న తదితరులు పాల్గొన్నారు.

' వికలాంగుల పింఛన్ పదివేలకు పెంచాలి'

వనపర్తి : వికలాంగుల పెన్షన్ 10000 కు పెంచాలని ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్.పి.ఆర్.డి జిల్లా గౌరవ అధ్యక్షులు డి బాల్రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. అనంతరం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ఆమోదించిన సౌకర్యాలు ఏవి అమలు కావడం లేదు అన్నారు.వికలాంగులపై వేధింపులు, మహిళా వికలాంగులపై అత్యాచారాలు పెరుగుతున్నాయి అన్నారు.ధరలో పెరుగుదలను అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న ,4016 నుండి పదివేల రూపాయల వరకు పింఛను ఇవ్వాలని,నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ప్రత్యేక చట్టం చేయాలి.వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని,ఉచితంగా ప్రయాణ



సౌకర్యాలు కల్పించాలని,వికలాంగుల సంక్షేమం సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలి,దళిత బంధు పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలన్నారు. వికలాంగుల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల సంక్షేమం సాధికారత కోసం అక్టోబర్ 9న హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర జరిగే వికలాంగుల హక్కుల మహా ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లివికలాంగుల హక్కుల జాతీయ వేదిక, వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు డి బాల్ రెడ్డి, వికలాంగుల హక్కుల సంఘం జిల్లా సీనియర్ లీడర్ మీసాల మోహన్, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణయ్య, రాములు, కురుమయ్య, శిరీష, లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె పట్ల తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని వీడాలి



వనపర్తి : అంగన్వాడీల సమ్మె పట్ల తెలం గాణ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని వీడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చేపట్టిన అంగన్వాడీల సమ్మె గురువారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, గత 11 రోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం కొనసాగిస్తుందని, పోలీసుల అధికారుల బలంతో అంగన్వాడీల ను కట్టడి చేస్తుందని వారు మండిపడ్డారు. కార్యక్ర మంలో అంగన్వాడీ యూనియన్ వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతి. వనపర్తి జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు,నాయకులు భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం సమ్మెచేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సంధ్యా,విజయలక్ష్మి, రాణి ,శారద, పాల్గొన్నారు.

చిన్నంబావి : మండల కేంద్రంలో అంగన్ వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె కు కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారంతో వారి అనుచరులు సంఘీభావం తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్రా వు, చిన్నంబాయి సర్పంచ్ రంజిత్ కుమార్,ఎద దకడ ఎంపిటిసి పుష్పావతి, వెలగొండ ఎంపిటిసి మహాదేవ్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ రామ చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్,మండల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అక్కన్నగారి. శ్రీలత రెడ్డి, పాల్గొన్నారు.



మదనాపురం :అంగన్వాడీల సమస్యల్ని పరిష్కరించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ తెలిపారు.కొత్తకోట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర గురువారం సమ్మె చేపట్టిన అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లకు ఆయా పార్టీల నాయకులు సంఘీ భావం తెలిపారు.ఈ సందర్భంగా కొత్తకోట ప్రధాన చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు వంగూరు బాల మనెమ్మ, కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్,అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర, మండల అధ్యక్షురాలు వనజ కుమారి, సావిత్రి,అన్నపూర్ణ , ప్రసన్న, స్వప్న,శోబ, అనసూయ,విజయలక్ష్మి, సువర్ణ, కళావతి, రేవతి, సత్యమ్మ, పాల్గొన్నారు.

'సామాజిక తనిఖీలో అన్ని అవకతవకలే '

నవతెలంగాణ - మదనాపురం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రెండవ విడత సామాజిక తనిఖీలో అవకతవకలే ఎక్కువైనట్లు వనపర్తి జిల్లా డిఆర్డిఓ పిడి నరసింహులు స్థానిక అదికారులపై అసహనం వ్యక్త పరిచారు. మదనాపురం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం నాడు జరిగిన సామాజిక తనిఖీ సమావేశంలో పీడి నరసింహులు మాట్లాడారు.ప్రతి నెల రోజ్ గార్ దివాస్ జరపాలని,రికార్డులు సక్రమంగా ఉండేట్లు చూడాలని సూచించారు.తక్కువ పాపులేషన్ ఉన్న గ్రామాల్లో కూడా టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతి కార్యదర్శులు తమ పనితీరును మార్చుకోకపోతే మంచి పద్దతి కాదన్నారు. కొన్ని గ్రామాలలో అయితే కూలీల సంతకాలు లేకుండా, రికార్డులని పాటించకుండా,వేతనాల రశీదులు చూపకుండా ఇష్టానుసారంగా పేమెంట్లు చేసుకుంటూ ఊకదంపుడు ఉపన్యాసాలుగా సమావేశంలో మాట్లాడటం సరికాదన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించి సంబంధిత అంశాలపై వివరించారు. ఇక మీద తప్పులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.మండలంలోని ఆయా గ్రామాల నుండి 21,054 రూపాయలను రికవరీ చేసి,5,14,183 రూపాయలకు సంజాయిషీ ఇచ్చేటట్లు స్థానికంగా ఉండే సంబంధిత అధికారుల ద్వారా రాబట్టాలని ఎంపీడీఓ నాగేందర్ కి వెల్లడించారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, ఏపిడి సుల్తాన్,ఏవిఓ రహీం,అంబడ్స్ పర్సన్ సత్యనారాయణ రెడ్డి,ఎంపీడీఓ నాగేందర్, ఎస్ఆర్పి కొండల్,ఎంపిఓ పుష్ప, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పాటు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

క్రీడలు శారీరకద్రత్వానికి తోడ్పడతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం చిట్యాల సమీపంలోని గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లాస్థాయి బీసీ గురుకుల పాఠశాలల క్రీడలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఆడబిడ్డలు అందరితో సమానంగా పెరగాలన్నారు. తల్లిదండ్రులు, తోబుట్టువులు పురుషులతో పాటు వారిని సమానంగా గౌరవించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అందరూ చదువుకుంటున్నారని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలలో సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. అన్ని గురుకుల పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. విద్యార్థుల విద్యా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో కరంటు, సాగునీరు లభ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సర్పంచ్ భానుప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీల పదోన్నతుల షెడ్యూల్ కొనసాగించాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య



వీపనగండ్ల : బదిలీల పదోన్నతుల షెడ్యూల్ కొనసాగించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య అన్నారు మండల పరిధిలోని సంగినేనిపల్లి తూముకుంట బొల్లారం పుల్గర్ చర్ల కల్వరాల వీపనగండ్ల మాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు ఈ సందర్భంగా డి కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు పోరాడి సాధించుకున్న బదిలీల పదోన్నతుల కొందరు స్వార్థపూరితంగా ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు వీటిని ప్రభుత్వం స్పందించి కొనసాగించాలని కోరారు. ఎన్నికల తేదీలు సమీపిస్తున్న కొద్ది ఉపాధ్యాయులు ఆందోళన గురవుతున్నారన్నారు విధంగా పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులు చెల్లించాలని చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం అంగన్వాడీల అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు కార్యకర్తలు చేస్తున్న మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి విరాళంగా 2500 అందజేశారు, ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మండల అధ్యక్ష కార్యదర్శులు బాలేశ్వర్, తిరుమలేష్, నాయకులు, డి కృష్ణ శరత్ స్వామి శివుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా ఎస్ఎస్ ఏ ఉద్యోగుల దీక్షల విరమణ

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి వాగ్దానం మేరకు తెలంగాణ రాష్ట్రంలో ని 33 జిల్లాల్లోని సమగ్ర శిక్ష ఉద్యోగులమంతా కలిసి తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలను విరమిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి సబితా రెడ్డి ఇచ్చిన హామీల్లో ఎంటిఎస్ వర్తింప చేస్తామని చెప్పారన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలను సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారంతో దీక్షలు తాత్కాలికంగా విరమింప చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఖచ్చితమైనటువంటి హామీ వచ్చేంత వరకు వేచి చూస్తామని తెలిపారు. తాము చేపట్టిన 24 రోజుల ఉద్యమానికి సహకరించిన అన్ని ఉపాధ్యాయ సంఘాలకు, హెచ్ఎంల సంఘాలకు జిహెచ్ఎంల సంఘాలకు ఎంఈఓల సంఘాలకు రాజకీయ సంఘాలకు ప్రజా సంఘాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దీక్ష విరమణకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారికి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాలవర్ధన్, మహిళా అధ్యక్షురాలు అరుణమ్మ సౌమ్య, రాణి, వెంకటేష్, శ్రీనాథ్, మీడియా ఇన్చార్జ్ మహమ్మద్ వహీద్, రవి, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలమియా తదితరులు పాల్గొన్నారు.

పురపాలక అభివృద్ధికి సహకరించండి

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయ విమర్శలు మానుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం పుర కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో పెబ్బేరు పురపాలక కేంద్రంలో కోట్లాది రూపాయల నిధుల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో హైదరాబాద్ బైపాస్ నుండి రంగాపూర్ బైపాస్ వరకు రోడ్డు డివైడర్ పనులు డ్రైనేజీ నిర్మాణం డివైడర్ మధ్యలో మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు ఏడు కోట్ల వ్యాయామంతో తుది దశకు చేరుకున్నాయన్నారు. వాటితో పాటు పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణ పనులు కూడా మంత్రి చొరవతో జరుగుతున్నాయన్నారు.చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పార్వతీ మహేందర్ గౌడ్, సుమతి ఎల్లయ్య, గోపి బాబు, నాయకులు సాయినాథ్ పాల్గొన్నారు.



ఆహార అనుబంధ సంస్థ స్థాపనపై శిక్షణ

బిజినేపల్లి : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు చిన్న వ్యాపార పరిశ్రమలను నెలకొల్పడానికి కావలసిన నైపుణ్యంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో ప్రారంభించారు. డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయం పాటుగా వ్యవసాయ, అనుబంధ ఆహార సంస్థ స్థాపన ముఖ్య ఉద్దేశము, ఆవశ్యకతను శిక్షణ కార్యక్రమానికి వచ్చిన లబ్ధిదారులకు వివరించారు. అదేవిధంగా గృహ విజ్ఞాన శాస్త్రం శాస్త్రవేత్త జోష్న ఆహార అనుబంధ సంస్థ స్థాపనకు కావలసిన ప్రణాళిక వసతులు, ఏ విధంగా ఒక సమూహంగా ఏర్పడి చిన్న చిన్న వ్యాపారాలు స్థాపించి కుటుంబ పోషణ పరంగా, ఆర్థికంగా ఎదగాలను సూచించారు. కార్యక్రమంలో జొన్నతో కావలసిన మురుకులు లబ్ధిదారులకు వారిచేత చేయించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీనివాసులు, డీఆర్‌డీఏ ఏపీఎం సుధాకర్, 120మంది మహిళ రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉమెన్స్ లీగ్ అథ్లెటిక్స్‌కు క్రీడాకారుల పయనం

కందనూలు : హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో జరగబోయే ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ కొరకై ఈ నెల 10న కల్వకుర్తి సమీపానగల సీబీఎం కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో 15మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్‌లో జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించి జిల్లాకు, అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మీ, బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు పక్య, చెన్నకేశవులు, అశోక్, హరీష్, కవిత, విజయ సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, ప్రకాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్యాంక్ ఇన్సూరెన్స్ డబ్బుల పంపిణీ



ఊరుకొండ : మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన యాదగిరి రెడ్డి మార్చి నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జకినాలపల్లి గ్రామంలో బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఎస్ఓ సాయి పవన్ కుమార్ అధ్య క్షతన ఆర్థిక అవగాన సదస్సును నిర్వహించారు. అనంతరం ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా రూ.20లక్షలు, ప్రధానమంతి జీవనజ్యోతీ పథకం ద్వారా రూ.2లక్షల బ్యాంకు అధికారులు నామినీకి అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రంజిత్, నోడల్ అధికారి రమేష్, బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ, గ్రామపెద్దలు రాంరెడ్డి, శంకర్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ



ఊరుకొండ : ఈఎంఆర్ఐ హైదరాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న అంబులెన్స్ కల్వకుర్తి 102 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన నరేష్ కుమార్ గౌడ్ ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మృతి చెందాడు. దీనికి గాను హైదరాబాద్ ఎమర్జెన్సీ రెస్పాండ్ ఫౌండేషన్ 102 సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎంఏ.ఖలీద్ ఆదేశానుసారం గురువారం రాచాలపల్లి గ్రామానికి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ప్రోగ్రాం మేనేజర్ రవి, నాగర్‌కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, ఫ్లీట్ కో-ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్ బాధితుని కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 102, 108 సంస్థలలో పనిచేస్తున్న ఎవరైనా సిబ్బంది మరణిస్తే ప్రమాద బీమా చెక్కును అందజేసి బాధిత కుటుంబానికి సహాయాన్ని అందిస్తామన్నారు. విధులలో ఉన్నప్పుడు నరేష్‌గౌడ్ అద్భుతంగా పనిచేశాడని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా 108 పైలెట్లు కురుమూర్తి, జాంగిర్, ఖజా మైనుద్దీన్, టెక్నీషియన్లు వరప్రసాద్, మహేష్, రమేష్102 సిబ్బంది ఖలీల్, మధు, కలం, సంజయ్, తిరుపతయ్య, మాజీ ఎంపీపీ దీప గోపాల్ రెడ్డి, ఉర్కొండ మండల నాయకులు సందీప్ కుమార్, రమేష్ గౌడ్, రవీందర్ గౌడ్, వెంకటస్వామి, తిర్మల్, పరమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ



బిజినేపల్లి : మండలంలోని మహదేవునిపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా గ్రామ ఊరచెరువులో 55,500 చేపపిల్లలను మార్కెట్ కమిటీ చైర్మన్ గంగానమని కురుమయ్య, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వదిలారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కళ్యాణి రాజేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీదేవి, మండల ముదిరాజ్ అధ్యక్షులు తుమ్మల అల్లోజి, గ్రామ టిఆర్ఎస్ నాయకులు రాజేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, జయ కృష్ణయ్య గ్రామ ముదిరాజు అధ్యక్షులు చింతకాయల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మన్యం, గ్రామ సెక్రెటరీ నరసింహ, కృష్ణయ్య లక్ష్మయ్య మల్లేష్ పాల్గొన్నారు

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



కందనూలు : జిల్లా సమీకృత కార్యాలయంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలితరం పోరాట యోధుడు, తుది శ్వాస వరకు తెలంగాణకై పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్, కృష్ణమోహన్, కుకుడాల వెంకటస్వామి, పట్టణ పద్మశాలి సంఘము అధ్యక్షులు మసున రామకృష్ణ, పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి గుజ్జర్ నిరంజన్, మాజీ అధ్యక్షులు క్యామ శ్రీరాములు, మాజీ అధ్యక్షులు సామల రాజశేఖర్, మాజీ ముఖ్య కార్యదర్శి మాకం రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ పుట్ట రమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వంగూరు : స్వాతంత్ర సమర యోధుడు తెలంగాణ తొలిదశ ఉద్యమ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, నాయకులు సత్యం, జగన్, శీను, వెంకటయ్య, గోపాలు, దేవేందర్ పాల్గొన్నారు.

శ్రీనిధితో ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ

తెలకపల్లి : శ్రీనిధి రుణాలతో ఉపాధి పొంది స్వయం సహాయక కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సదుపాయాలను అందిస్తున్నారని, వాటిని ఉపయోగించుకొని ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు విజయలక్ష్మి, లక్ష్మమ్మ, తెలకపల్లి మండల సమాఖ్య కార్యదర్శి అర్చన, కోశాధికారి అమృత, గ్రామాల గ్రామ



సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శులు దీపిక, తిరుపతమ్మ, రేణుక, ఈశ్వరమ్మ, అలివేలమ్మ, మల్లమ్మ, సుగుణమ్మ, రామ చంద్రమ్మ, డీపీఎంలు వెంకటేష్, ఫైనాన్స్ అరుణాదేవి, బ్యాంక్ లింకేజ్ సుధాకర్, జాబ్స్ ఏపీఎం నిరంజన్, సీసీలు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది : అదనపు కలెక్టర్

- ప్రతి ఒక్కరు ఓటు హక్కును నిస్వార్థంగా వినియోగించుకోవాలి

కందనూలు : ప్రపంచ గతిని మార్చగల శక్తి ఒక్క 'ఓటుకే ఉందని, అలాంటి ఆయుధాన్ని వృథా చేసుకోద్దని, ప్రలోభాలకు గురై అమ్ముకోవడం రాజ్యాంగ విరుద్ధమని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటు వినియోగం విశిష్టతపై 18ఏండ్లు నిండిన నూతన ఓటర్లు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులతో జిల్లాస్థాయి నాటక సంస్కృతిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ గతిని మార్చగల శక్తి ఒక్క 'ఓటుకే ఉన్నదని, అలాంటి ఆయుధాన్ని వృథా చేసుకోవద్దని, ప్రలోభాలకు గురై అమ్ముకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పుకు ఓటు నాంది పలుకుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ వంతు కర్తవ్యంతో ఉన్నత నాయకులను ఎన్నుకొనే విధానమే ఎన్నికని చెప్పారు. ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగం చేసుకొని సరైన నాయకుడిని




ఎన్నుకున్నప్పుడే రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలు, ఆయన కన్న కలలు నెరవేరుతాయన్నారు. పురుషులతో పాటు మహిళలకూ సమాన ఓటు హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. 18ఏండ్లు నిండిన యువతీ, యువకులంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. అక్టోబర్ ఒకటి 2023 వరకు 18ఏండు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మీ ఇంటిలో ఎవరైనా 18ఏండ్లు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటర్ జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవాలన్నారు. మంచి నాయకున్ని ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. ఓటు విశిష్టతపై విద్యార్థులు నిర్వహించిన నాటక ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. నాటక ప్రదర్శనలో కొల్లాపూర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రదర్శించిన నాటికకు మొదటి బహుమతి లభించింది. రెండో బహుమతి నాగర్‌కర్నూల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. మూడో బహుమతి నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గెలుపొందారు. ఈనెల 26న హైదరాబాదులో రాష్ట్రస్థాయి నిర్వహించే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు పాల్గొననున్నారు. పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ పత్రాలను అదనపు కలెక్టర్ అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. పోటీల న్యాయ నిర్ణేతలుగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్, కృష్ణమోహన్ వ్యవహరించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామ్మోహన్‌రావు, డీఈఓ గోవిందరాజులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ గోడలు బద్దలు కొడతాం

- అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట అధ్యక్షురాలు జయలక్ష్మి
- కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీలు

నవతెలంగాణ-కందనూలు

సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ గోడలు బద్దలు కొడతామని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని వైభవ్ ఫంక్షన్ హాల్లో పెద్ద ఎత్తున హాజరైన అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ గేట్లు బద్దలు కొట్టుకొని కలెక్టర్ ఛాంబర్



వరకు వెళ్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటి చెల్లించాలని పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని పనులు చేయిస్తూ అంగన్వాడీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే, ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడి వ్యవస్థను విచ్చిన్నం చేసిందన్నారు. 2017 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవైపు సమస్యల పరిష్కరించాలని అంగన్వాడీలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వ మాత్రం సమ్మెకు సంబంధం లేని సంఘాలతో చర్చలు జరపడం దుర్మార్గమన్నారు. సెంటర్ల తాళాలు పగలగొట్టి అధికార పార్టీ నాయకులు, సర్పంచులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, తాళాలు



పగలగొట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెకు పిలుపునిచ్చిన సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలమంది అంగన్వాడీలతో ప్రగతి భవన్ గోడలు బద్దలు కొడతామని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, బాలస్వామి, నాయకురాలు వెంకటమ్మ, అంజనమ్మ, జయమ్మ, యాదమ్మ, చంద్రకళ, మాధవి, ప్రభావతి, అక్బర్, బి.విజయలక్ష్మి, సుచిత్ర, రజియా, సువర్ణ, కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి, భాగ్యమ్మ అలివేల పాల్గొన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో జిల్లా ముందుండాలి : ఎస్పీ

కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రలను కాపాడడంలో జిల్లా ముందుండాలని ఎస్పీ కె.మనోహర్ అన్నారు. గురువారం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ఆఫీసర్స్‌కి ఎస్పీ కే.మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ గైడెన్స్ ప్రకారం జిల్లా ఆఫీసర్స్ అందరికీ ఎలక్షన్ ట్రైనింగ్‌నీ కండక్ట్ చేశారు. ఈ ట్రైనింగ్‌కి ముఖ్యఅతిథిగా కలెక్టర్ వచ్చి జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అందరికీ రాబోయే జనరల్ ఎలక్షన్‌కు సంబంధించింది ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడంలో నాగర్‌కర్నూల్ జిల్లా ముందంజలో ఉండాలన్నారు. 2018 ఎలక్షన్‌లో నేర చరిత్ర ఉన్న వాళ్లపై నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్‌లో నేరా చరిత్ర ఉన్న వాళ్ళను పోలీస్ స్టేషన్ వైస్ బైండ్ ఓవర్ చేస్తున్నామని, ఎలక్షన్ పాయింట్ ఆఫ్ వ్యూ కాంప్లికేటెడ్ విలేజ్‌లను గుర్తించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. విలేజ్ వైస్ ఉన్న ట్రబుల్ మొంగర్స్‌లను



గుర్తించి వాళ్ల మీద కూడా నిఘా ఉంచాలన్నారు. ఈ ఎలక్షన్ మీటింగ్‌లో సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, డీఎస్పీలు, జిల్లా ఎలక్షన్ సెల్ సభ్యులు అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ పాల్గొన్నారు.

అందరు వేలిముద్రలు ధృవీకరించుకోవాలి

వెల్దండ : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలోని రేషన్ కార్డుదారులందరూ సంబంధిత రేషన్ దుకాణాలలో ఈ పాస్ యంత్రం ద్వారా తమ వేలీ ముద్రలు ధ్రువీకరించుకోవాలని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జంగయ్య తెలిపారు. కార్డులోని ప్రతి లబ్ధిదారులందరూ రేషన్ షాప్‌కు వెళ్లి తమ వేలి ముద్రలు ధృవీకరించాలని ఆయన తెలిపారు. రేషన్ కోట పూర్తి అయిన సరే రేషన్ షాప్‌లు తెరిచి ఉంటాయని లబ్దిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మా ఇళ్ల స్థలాలు మాకు ఇప్పించండి

- తహసిల్దార్ కార్యాలయం ముందు లబ్ధిదారుల నిరసన




ఊరుకొండ : గత 1984లో అప్పటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చిందని అట్టి ఇళ్ల స్థలాలు మావి మాకు ఇప్పించాలని లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండలం నర్సంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 1లో 1.27గుంటల భూమిలో నిరుపేదలైన 21మంది దళితులకు 1984లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాలతో లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల కోసం నిరసన తెలుపుతున్న నర్సంపల్లి గ్రామస్తులకు మండల దళిత మోర్చా అధ్యక్షులు గడ్డం మహేందర్ మద్దతు తెలిపారు. దళితుల భూములు దళితులకు చెందాలంటూ ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ చెన్నకిష్టన్నకు తమ గోడను వెలిబుచ్చారు. లబ్ధిదారుల గోడును విన్న తహసిల్దార్ మాట్లాడుతూ భూమి ప్రభుత్వానికి విక్రయించిన వారు కోర్టు ద్వారా స్టే తెచ్చుకున్నారని, కోర్టులో సమస్య పరిష్కారం అయ్యేవరకు వేచి చూడాలన్నారు. నిరసన తెలిపిన వారిలో దార లక్ష్మమ్మ, పోలే సువర్ణ, రాజేశ్వరి, పోలే అబ్రహం, షేక్ నిరంజన్, పులిమామిడి పోచమ్మ, పులిమామిడి శాంతమ్మ, ఆదిరాల జంగయ్య, పులిమామిడి పాపమ్మ, పోలే లింగమ్మ, పోలే వెంకటమ్మ పంజగుల మైసమ్మ, పులిమామిడి శంకర్, పులిమామిడి సుజానమ్మ దార కృష్ణయ్య పులిమామిడి రాములయ్య, పులిమామిడి జంగయ్య ఉన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎంపీడీవోలకు వినతి



కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులు ఇటీవల 34రోజులు సమ్మె చేపట్టిన సందర్భంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని కోరుతూ కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. మంత్రి హామీతో సమ్మె విరమించి దాదాపు రెండు నెలలు దాటిన ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని యూనియన్ మండల అధ్యక్షులు మహేష్ అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించి గ్రామపంచాయ తీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అర్జున్, హుస్సేన్, వెంకటయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ



మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీలను అమలుపరిచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి ఎంపీడీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర కమిటీ మేరకు వచ్చే నెల ఒకటో తారీకు నుండి సమ్మెలోకి వెళ్తామని తెలియజేస్తూ మండల జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాలను సమర్పించారు. అతను మాట్లాడుతూ మీ సమస్యలను మా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణ, వీరస్వామి, బాలయ్య, మహేష్, లక్ష్మయ్య, మైసమ్మ, జాంగిర్, వెంకటయ్య పాల్గొన్నారు.



వంగూరు : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్‌రావు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అన్నారు. గురువారం నుండి అక్టోబర్ 1 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు గ్రామపంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో విజయభాస్కర్‌కు అందజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అక్టోబర్ రెండున నిరవధిక సమ్మె చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మౌలాన్, సహాయ కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, మండల కమిటీ సభ్యులు కృష్ణయ్య, బాల నారాయణ, లక్ష్మయ్య, వెంకటయ్య, బద్య శంకర్, విమలమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

తల నరుక్కోవడానికి కత్తి దొరకడం లేదా..?

- సీఎం కేసీఆర్‌పై మాజీ మంత్రి నాగం సంచలన వ్యాఖ్యలు..
- పీఆర్ఎల్ఐఎస్ బాధిత రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం
- బాధ్యులపై న్యాయ విచారణకు డిమాండ్
- స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హస్తం ఉందని ఆరోపణ

కందనూలు : తల నరుక్కోవడానికి కత్తి దొరకడం లేదా? అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పాలకులు, ప్రభుత్వ తీరుపై నాగం మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూనిర్వాసితులకు చరిత్రలో ఎరుగని పరిహారం, భూమి కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇస్తానని, లేదంటే తల నరుక్కుంటానని నాడు చెప్పి.. ఇప్పుడు ప్రజల తలలు నరుకుతున్నారని ఆరోపించారు. ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై తక్షణమే న్యాయపరమైన విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూసేకరణ అడ్డగోలు దందాగా మారిందని ఆగ్రహించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భూ పరిహారం పేరుతో ప్రభుత్వ పాలకులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆయన ఆరోపించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కాకుండా ఇష్టారీతిన నష్ట పరిహారం ఇవ్వడం సరికాదని విమర్శించారు. ఇచ్చినంత తీసుకోవాలని రైతులను బలవంతపెట్టడం, బెదిరింపులకు గురిచేయడం తగదన్నారు. భూ పరిహారం సముచితంగా అందలేదని నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెరకు చెందిన అల్లోజి ఆత్మహత్యకు పాల్పడటం శోచనీయ



మన్నారు. బాధిత రైతుకు ఎకరానికి రూ.2.04 లక్షలు మాత్రమే పరిహారంగా ప్రకటించడం దారుణమన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్వాసితులకు ఎకరానికి రూ.12-14లక్షలు ఇచ్చి.. పాలమూరు బిడ్డలపై వివక్ష చూపడమేంటని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు శంకుస్థాపన సమయంలో కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి లేడని విమర్శించారు.

అల్లోజి కుటుంబానికి భరోసా..

అల్లోజి కుటుంబాన్ని గురువారం నాగం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అల్లోజి కుమారుడు, కుమార్తె చదువులకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని ఆయన మాటిచ్చారు. అధికార వ్యవస్థను దుర్వినియోగం చేసి ప్రజలను పీడిస్తున్నారని అల్లోజీ ఆత్మహత్యలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హస్తం ఉందని నాగం ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల అరాచక పాలనతో ప్రజలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మెడికల్ కాలేజీ పేరుతో అనాదిగా వస్తున్న అసైన్డ్ భూములను లాక్కోవడం సరికాదన్నారు. అక్కడి ప్రజలకు తగిన నష్ట పరిహారం ఇస్తానని మోసం చేశారన్నారు. ఈ విషయంలో అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తానని, న్యాయం జరిగే వరకు పోరాడతానని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డా.నాగం శశిధర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ సభ్యుడు బాలాగౌడ్, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు, పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, మిద్దె రాములు, సంతోష్ రావు పాల్గొన్నారు.

ధృవ పత్రాలన్నీ ఇక నుంచి మీ సేవాల్లోనే

- తహసిల్దార్ శైలేంద్ర కుమార్

అచ్చంపేట రూరల్ : ఇక నుండి కులము ఆదాయము స్థానిక ధ్రువపత్రాల కొరకు ఎవరు కూడా తహసిల్దార్ కార్యాలయాన్నికి రావద్దని మండలంలోని మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకొని అక్కడే ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని అచ్చంపేట మండల తహసిల్దార్ శైలేంద్ర కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మీ సేవల ద్వారా పౌర సేవలలో ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ప్రజలకు ధ్రువపత్రాల జారీ కోసం అందుబాటులోకి తేచ్చామన్నారు. ఇక నుంచి కులము, ఆదాయము, స్థానిక, రేషన్ కార్డుల మార్పులు చేర్పుల నిమిత్తము తహసిల్దార్ కార్యాలయానికి ఎవరు రావద్దని దరఖాస్తుతో పాటు ధృపత్రాల జారీ వరకు మొత్తం ప్రక్రియ కూడా మీ సేవలో నుండే జరుగుతుందని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రానికి 30 రోజులు, ఆదాయ ధృవీకరణ పత్రానికి 7 రోజుల సమయం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వము విధించిన గడువులోగా విచారణ జరిపిన తర్వాత దరఖాస్తుదారు మొబైల్ నెంబర్‌కు మెసేజ్ వస్తుందని, అప్పుడు మాత్రమే మీ సేవలో వెళ్లి మీకు ఇచ్చిన రసీదులను చూపించి ధ్రువపత్రాలను ప్రింట్ తీసుకోవాలన్నారు. గడువు సమయంలోగా ఎవరు కూడా మీసేవ కేంద్రాలపై గాని, తహసిల్దార్ కార్యాలయంలో వచ్చి ఒత్తిడి చేయరాదని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకోబడునని ఆయన హెచ్చరించారు. రానున్న ఎన్నికల సందర్భంగా, ఇక్కడ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన సిబ్బంది సంఖ్య దృష్ట్యా మీ సేవ కేంద్ర నిర్వాహకులకు తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి సహకరించ వలసిందిగా ఆయన ప్రజలను కోరారు.

జిల్లా ఉపాధ్యక్షులుగా విజయ్‌కుమార్

ఊరుకొండ : ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఐపీఏ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ విజయకుమార్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తేజావత్ శివకుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు విజయకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ వృత్తి అభ్యున్నతికి, ఫార్మసిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ఫార్మసీ చట్టం 1948 రాబోయే రోజుల్లో ఖచ్చితంగా అమ లవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఫార్మాసిస్టులకు ముందు ముందు మంచి రోజులు వస్తాయన్నారు. తన నియమకానికి సహకరించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

శుక్రవారం 22 సెప్టెంబర్ 2023

విద్యార్థినులకు అవగాహన



జోగులాంబ గద్వాల : భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు, చదువు ప్రాముఖ్యతపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు.. భరోసా సెంటర్ సిబ్బంది గద్వాల్ పట్టణం నల్ల కుంటలోని విశ్వేశ్వరయ్య హై స్కూల్ విద్యార్థులకు భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు, మొబైల్ వినియోగంతో జరిగే నష్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యుక్త వయస్సు లో వచ్చే ఆకర్షణల , చదువు ప్రాముఖ్యత గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, అత్యవర సమయంలో వినియోగించుకోవాల్సిన డయల్-100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంట , బయట ఎలాంటి లైంగిక వేదింపులకు గురైన వెంటనే బరోసా సెంటర్ మొబైల్ 6303923257 కు తెలియజేయాలని సూచిస్తూ ఫోక్సో యాక్ట్‌పై వివరించారు.యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారా దని ఎవరైనా గుట్కాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మి నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకి లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకు రావాలని, బాల్య వివాహాలు చేయడం వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాలపై తెలియజేశారు. విద్యార్థినులు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారన్నారు.బాధిత మహిళలకు కేంద్రం అందిస్తున్న సేవలపై వివరించారు. కార్యక్రమంలో బరోసా కో ఆర్డినేటర్ శివాని , సిబ్బంది శ్వేతా ,పాఠశాల డైరెక్టర్ రాధకృష్ణ, ప్రిన్సిపాల్ భారతి ఉపాధ్యాయులు ప్రేమ లత , కిషోర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

బాబా సిద్దికిని కలిసిన విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల్

న్యూఢిల్లీ లో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు బాబా సిద్దికీని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డా. కురువ విజయ్ కుమార్ కలిశారు. గురువారం ఢిల్లీ కాంగ్రెస్ వార్ రూమ్ లో జరుగుతున్న స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో న్యూఢిల్లీ లో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు బాబా సిద్దికీని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కలిసి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో గద్వాల నియోజకవర్గానికి తన అభ్యర్థి త్వాన్ని పరిశీలించాలని బాబా సిద్దికీ ని కోరినట్లు ఆయన తెలిపారు. గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానిని కూడా కలిసి విజ్ఞప్తి చేశానని తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఉస్మానియా యూని వర్సిటీ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి జైలు జీవి తం గడిపానని, కేసులు ఎదుర్కొన్నానని దీంతోపాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని బలమైన కురువ సామాజిక వర్గానికి నాయకుడినైన తనకు పార్టీ టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దాదాపు రెం డు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ లాయలిస్టుగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బలంగా పోరాటం చేస్తూ పార్టీ సిద్దాంతానికి కట్టుబడి పని చేస్తున్న తనలాంటి వాళ్లకు టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఒకవేళ కొత్తగా వచ్చే నాయకులకు టిక్కెట్ ఇస్తే మధ్యలోనే పార్టీ ని వదిలేసే అవకాశం ఉందని, అలాంటి వారి పట్ల పార్టీ అధిష్టానం అప్రమత్తంగా ఉండాలని కమిటీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

అంగన్వాడీల సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు



జోగులాంబ గద్వాల : అంగన్వాడీల నిరోధిక సమ్మెకు బీజేపీ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దం కృష్ణ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మిగతా బీజేపీ నాయకులు అంగన్వాడీలు జిల్లా కార్యదర్శి ఎమేలమ్మ మహాలక్ష్మి , సుమిత్ర, ఫరీదా, సలోమి , ఆదిలక్ష్మి , సీతమ్మ , అరుణ్ జ్యోతి నర్మదా , సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీవీ నరసింహ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

- ఎమ్మార్పీఎస్ నాయకులు

గట్టు : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కర్నూల్- రాయచూరు - రాయలసీమ - కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉన్న తెలంగాణ రాష్ట్ర బల్గెర చౌరస్తాలో హైవే రోడ్డును గట్టు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ నమ్మించి మోసం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం -మాదిగలపై ఇకనైనా వైఖరిని మార్చు కోవాలని గట్టు మండలంలోని బల్గేరా అంతరాష్ట్ర రహదారి ఎమ్మార్పీ ఎస్ గట్టు మండల అధ్యక్షుడు యేసన్న ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహి ంచారు. దీంతో ఎక్కడికక్కడ వాహ నాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న గట్టు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని ఎమ్మార్పీఎస్ నాయకులకు సర్ది చెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ మాట్లా డుతూ పార్లమెంట్ సమావేశాలు శుక్రవారం నాటికి చివరి సమావే శాలని, మాదిగల ఆత్మగౌరవం పార్లమెంట్‌లో ఒక్కరోజే మిగిలి పోయిం దని, వర్గీకరణ బిల్లుపై ఒక్క ఎంపీ కూడా ప్రశ్నించకపోవడం చా లా బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై స్పంది ంచకపోవడంవల్లే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైవే రోడ్డు ను దిగ్బంధం చేశామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బల్గెర మాజీ సర్పంచ్ బండారిసురేష్, నతనేలు, సామేలు, ఎహ్కొలు, యేసేపు, ఆరగిద్దె తిమ్మప్ప, భీమన్న, రాజు, భాస్కర్, చెన్నయ్య, బజారి, ఆనంద్, విజయ్, సుదర్శన్,సత్య కుమార్, లింగాపురం మోష, నాగరాజు, మోహన్, మెజేష్, చిన్న సామేలు, ఫ్రాన్సిస్, మాజీ ఎల్లందొడ్డి నతనేయులు, జి.రాజు,బండారి సాంసోన్,ఎం.నతనేయులు, బి.ప్రవీణ్, బీ.విజయ్. బీ.మోహన్, జీ.ప్రదీప్, బీ.బాబు, బీ.ప్రసంగి, బీ.మధు, బీ. రాజు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



గట్టు : పోషణ మాసంలో భాగంగా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో గ్రామస్తులకు చిరుధాన్యాలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వాసంతి మాట్లాడుతూ రక్తహీనత నివారించే విషయాలపై ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలపై తీసుకోవలసిన జాగ్రత్తలు 1000 డేస్ ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రతపై తీసుకోవాల్సిన విషయాలు, కిషోర్ బాలికలు తీసుకోవలసిన ఆహారంపై వివరించారు. గర్భిణులు, బాలింతలు రోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంతో ఉంటాడని, దాదాపు రెండు సంవత్సరాల వరకు కూడా తల్లిపాలే ఇవ్వాలని అన్నారు . ఈ కార్యక్రమంలోని అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో గద్వాల్ నియోజకవర్గంలో 79 తహసీల్దార్లు , సెక్టార్ అధికారులు, సర్వేయర్లు లతో శాసనసభ ఎన్నికలకు జిల్లాలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 593 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిన పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. గద్వాల్ నియోజకవర్గంలో 303 పోలింగ్ స్టేషన్ ల కు 32 రూట్‌లు ఉన్నట్లు తెలిపారు . సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడిన అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి నెలకొన్న సమస్యలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు లోబడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు , సెక్టార్ అధికారులు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి

ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని , నీతి, నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోవాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంఎ ఎల్ డీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎన్నికల





కమిషన్ ఆదేశాల మేరకు.. స్వీప్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అదనపు రెవెన్యూ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఓటర్లు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలలో ఓటు హక్కు వినియో గించుకునేందుకు ఎన్నికల కమిషన్ వీధి నాటకాలు, పాటలు, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ద్వారా మంచి వ్యక్తిని ఎన్నుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును సరైన పద్ధతిలో వినియోగించుకుని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలన్నారు. గ్రామ గ్రామాన విద్యార్థులు ఓటు హక్కు సద్వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో కూడా ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఎన్నికల కమిషన్ టీఎన్ సేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల విధానంలో చాలా మార్పు వచ్చిందని , ఇప్పుడు కూడా ఇంకా మార్పు రావాలన్నారు. ఈ సందర్భంగా గద్వాల, ధరూరు, మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, గట్టు, బీచ్ పల్లి, వడ్డేపల్లి, అలంపూర్, మానవపాడు, గద్వాల, కేటీ దొడ్డి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రదర్శన ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, నోడల్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జి కళాశాల ప్రిన్సిపాల్, న్యాయ నిర్ణేతలుగా బీసీ వెల్ఫేర్ అధికారి శ్వేతా ప్రియదర్శిని, ఎంప్లాయ్మెంట్ అధికారి ప్రియాంక, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన కల్పించాలి..

ఓటర్లకు ఓటు హక్కుపై గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి నాటకం, పోయెమ్ ,థీమ్స్ పాటలు తదితర అంశాలను ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఎం ఏ ఎల్ డీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల గట్టు రూ.10వేలు, రెండవ బహుమతి టీఎస్ ఆర్ జె సి బాయ్స్ పాఠశాల బీచుపల్లి రూ.8వేలు, మూడవ బహుమతి ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూర్ రూ.5 వేలు నగదు బహుమతులను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రమేష్ బాబు, హృదయ రాజు, శ్వేతా ప్రియదర్శిని, ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆదర్శం : ఎమ్మెల్యే

- బీఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

గట్టు : తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆరగిద్ద గ్రామంలోని మాజీ ఉపసర్పంచ్ జములమ్మ అధ్వర్యంలో ఆరగిద్ద గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గ్రామ మూలగేరి బడెన్న ఆంజనేయులు బొంబాయి తిమ్మప్ప భజన నాగన్న చిన్న రంగస్వామి, రామాంజనేయులు ఈరన్న , దెయ్యం తాయన్న, నూనె చిన్న నరసన్న, చిన్న తిమ్మప్ప, నాగన్న గణేష్, డ్రైవర్ నర్సింహులు , మాదిగ రామన్న , రవి , మాల నర్సింహులు, వీరితో పాటు 200 మంది ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని పేర్కొన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంటు ఇస్తూ రైతులను కాపాడుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. తెలంగాణ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంటే వారి నడ్డి విడిచే విధంగా కేంద్రంలోని బీజేపీ రైతుల మోటార్లకు మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తుందని, ఇలాంటి ప్రభుత్వాలు మనకు వద్దు అన్ని విధాలుగా రైతులను ఆదుకునే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. అదేవిధంగా విద్య వైద్య రంగాలలో కూడా సీఎం కేసీఆర్ ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని గ్రామాలలో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని గ్రామాలలో గవర్నమెంట్ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా



పిల్లలకు ఆంగ్లవిద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలిపారు. త్వరలోనే గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, త్వరలో రైతులకు రెండు పంటలకు నీళ్లు అందించి త్వరలోనే నీటిని విడుదల చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒకసారి సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎంపీపీ విజయ్, సింగల్ విండో చైర్మెన్ వెంకటేష్ , గట్టు మండలం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఇమామ్ సాబ్, మాచర్ల సర్పంచ్ సిద్దిరామప్ప, బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు, వెంకటన్న గౌడ్, హనుమన్న, గౌళ్ళ బసన్న, మధుసూదన్ రెడ్డి, జయన్న, మేస్త్రి తిమ్మప్ప, నర్సింహులు , తిమ్మప్ప, ఆనంద్, వీరేష్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వినాయకుడికి ప్రత్యేక పూజలు

ధరూర్ : గద్వాల జిల్లాలో ధరూర్ మండలకేంద్రంలోని బురెడ్డిపల్లి గ్రామంలో పలు వినాయక మండపంలో గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. గద్వాల నియోజకవర్గ ప్రజలందరూ అన్ని రంగాలలో దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండునూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో, మహిళా నాయకు రాలు, రాధమ్మ, జంగిలమ్మ, నాయకులు, విజయ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గోపిరెడ్డి, బసన్న, సవరన్న, వెంకటన్న, సరువేశ్, నర్సింహులు,ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : మండలంలోని 104 ప్యాకేజ్ కిందున్న కాపులకుంట్ల సమీ పంలోని మూడవ డిస్ట్రిబ్యూటర్ ఛానల్ వద్ద రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. గురువారం ఆయా స్థలాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి లేకపోవడంతో చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందక నీలహళ్లి, పాతపాలెం, కొత్తపాలెం, తండా, మీర్జాపురం అల్లపాడు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నెట్టెంపాడు ప్రాజెక్టు కింద రెండు లక్షల ఎకరాలకు నీరందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే గత, ప్రస్తుత పాలకులు సమాధానం చెప్పాల న్నారు. ఇక్కడి ఆరు గ్రామాల రైతులు సొంతంగా చందాలు వేసుకొని ఈ బ్రిడ్జి పై నుంచి పైపును ఏర్పాటు చేసుకొన్న కూడా చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరందక ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో పైపునకు సరిపడా తక్కువ నీళ్ల వదులుతున్నారని అన్నారు. పాలకులు, అధికారులు స్పందించి ఈ కాల్వ బ్రిడ్జి నిర్మిస్తే ఆరు గ్రామాల రైతులకు నీరందుతుందని, వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు ఆయా గ్రామాల రైతులైనటువంటి బట్టు రంగ స్వామి, సుభాష్, హుస్సేన్ సాబ్, కుర్వ నాగప్ప, కుర్వ ఆంజనేయులు, రఫి, తిప్పన్న, బోగని వీరప్ప, బుప హన్మంతు, పల్లన్ననడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, విష్ణు,ప్రేమ్ రాజ్, లక్ష్మన్న, రంగస్వామి, వెంకట్రాములు, గోపాల్, అంజి, భూపతి, సర్వేశ్, దస్తగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్లాస్ రూమ్ యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల


గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల సౌలభ్యం కోసం గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి, కేసీఆర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకురాలు బండ్ల జ్యోతి , ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి కేసీఆర్ స్టడీ సర్కిల్‌లో ఈక్లాస్ రూమ్ యాప్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్టడీ కేసీఆర్ సర్కిల్‌లో నిర్వాహకులు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రము ఎంతో అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, విద్యను అందించడంలో సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గద్వాల నియోజకవర్గ విద్యార్థుల స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాంతాల వారీగా వారికి అవసరమైన కోర్సులను అందించడానికి అదనపు శిక్షణ అవసరం లేని ఈ క్లాస్ రూమ్ యాప్ ద్వారా అన్ని రకాల కోర్సులకు సంబంధించిన క్లాసులు అతి చిన్న వయసులో ఎందులోనైన స్థిరపడటానికి ఈ క్లాస్ రూమ్ యాప్ దారి చూపుతుందని అన్నారు. ప్రత్యేక శిక్షణ అవసరం లేకుండా నేరుగా ఎగ్జామ్స్ కు ప్రిపరేషన్ అయ్యే విధంగా డిప్లొమా, పదవ తరగతి, ఇంటర్, ఇంజినీరింగ్, సివిల్స్, కానిస్టేబుల్, ఎస్సై, బీ.టెక్., ఎం.టెక్. మరెన్నో కోర్సులకు సంబంధించిన క్లాసులు ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటా యన్నారు. గద్వాల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ యాప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గతంలో గద్వాల నియోజకవర్గం ప్రజలూ తమ పిల్లలకు విద్య అందించడంలో ఆర్థిక పరిస్థితి ఎంతో కష్టం అవు తుందని ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే, విద్యా ర్థులు వారి కుటుంబ పరిస్థితులు చదువులకు ఎలాంటి ఇబ్బంది కాకూడదని తలచి (విద్యార్థుల) కోసం కేసీఆర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. తమ సొంత ఖర్చుతో గద్వాల జిల్లా కేంద్రంలో ఎన్నో మార్లు ఫ్రీ కోచింగ్ ఇప్పించారన్నారు. ఈ రోజు మారో అడుగు ముందుకేసి ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ఈ క్లాస్ రూమ్ యాప్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించే విధానం అమలులోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ , ఎంపీపీ విజయ్, మనోరమ్మ, జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, రమేష్ నాయుడు చక్రధర్ రావు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కృష్ణయ్య, కేసీఆర్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు బీఎస్ రవి, విజయ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై.. అధికారుల పర్యవేక్షణ కరువు



ఉండవల్లి : గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ కరువైంది. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో జరుగుతున్న పనులను తూతూ మంత్రంగా కొనసా గిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం తీసుకొచ్చి వారం రోజుల పాటు రోజువారి కార్యక్రమాలు జరుగు తున్నా.. పనుల పర్య వేక్షణ చేయాల్సిన అధికారులు తూ..తూ మంత్రంగా గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉండవల్లి పంచాయతీరాజ్ అధికారి పద్మావతమ్మ రాజోలి మండలంలోని ఎన్నికల బాధ్యతలపై వెళ్లడంతో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి కలెక్టరేట్ మీటింగ్లో సమావేశాలు పాల్గొనడంతో పర్యవేక్షణ కొరవడినట్లు అధికారులు వెల్లడించారు. వారంరోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావలసిన మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. ఉన్నతాధికారులు స్పందించి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెస్‌లో చేరిక



గట్టు : కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో గట్టు మండలంలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ చాకుదోన వార్డ్ మెంబర్ మౌలాలీ, నరసింహులు, రాములు, పెద్ద హన్మంతు, నవీన్, ఉరుకుంద వార్డ్ మెంబర్, నరసింహ రెడ్డి, విజేంద్రతో కలిసి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కాడువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గట్టు సత్యానా రాయణ, గట్టు కృష్ణమూర్తి, అల్వాల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరిక

• ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఊట్కూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పులిమామిడి గ్రామ ంలోని ఇతర పార్టీకి చెందిన దాదాపు 80 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ తో పాటు పులిమామిడి గ్రామ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదర్శంగా ఉండాలి : సీఐటీయూ

నారాయణపేట టౌన్ : సత్యవతి రాథోడ్ అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ. వెంకట్రామారెడ్డి, బాల్‌రామ్‌లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల కంటే మేమే ఎక్కువ ఇస్తున్నామంటున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూడాలన్నారు. అతి తక్కువ వేతనమిస్తూ అంగన్వాడీలను శ్రమ దోపిడీ చేయిస్తున్నారని విమర్శించారు . కలెక్టరేట్ల ధర్నాతో తెలంగాణ వ్యాప్తంగా దద్దరిల్లిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిమ్మతిరిగిందన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఈ సమ్మె కొనసాగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళం చెవిలను ఇవ్వాలని లేకపోతే తాళాలు పగలగొడతామని అధికారులు బెదిరించడం సరైంది కాదని పేర్కొన్నారు. తాళాలు పగల్గొడ్తె కేసులు నమోదు చేస్తామని , తాళాలు పగలగొట్టిన వారి పైన పోలీసులు కేసులు నమోదు చేయకుండా వత్తాసు పలికితే కోర్టుకు వెళ్లి అయినా సరే అధికారులపైన కేసులు నమోదు చేస్తామన్నారు.11వ రోజు జరిగిన సమ్మెలో కోటకొండ గ్రామ సర్పంచ్ జయ,ఇష్టా జిల్లా కార్యదర్శి నర్సింహా మద్దతు తెలిపారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి 50మంది చేరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నావజ్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, అసిఫ్, ఆఫ్రోజ్, షరీఫ్, మోసిన్, జహీర్, అర్షద్, గౌస్, సద్దాం, అజ్జు, బాబా, ముస్తక్, నాగులపల్లి వెంకటయ్య , నాగుల పల్లిసా యిలు, శ్రీనివాసులు, రాములు తదితరులను మంత్రి మహేందర్ రెడ్డి హైదరా బాదులోని తన నివాసంలో బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నరేంద్రన్న చేస్తున్న అభివృద్ధి కొడం గల్ ప్రజల కళ్లకు కనిపిస్తున్నదని అన్నారు. మరో సారి కొడంగల్ లో నరేం దరన్న గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్లు బాలేష్ ,బాలరాజ్, మాస్టర్ శ్రీనివాస్, కోడి గంటిహరి, వెంకట్ నర్సింహులు, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తాలో మానవ వనరుల శిక్షణ హాల్‌లో లీడ్ బ్యాంక్ ఎల్ డీఎం విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ డీ ఎం విద్యార్థులకు, మహిళలకు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికి ఆర్బీఐ మేనేజర్ దెబోజీత్ బర్వా ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరా స్యతపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్లు మీ ఫోన్లకు ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్ నెంబర్ తదితర వ్యక్తిగత సమాచార వివరాలు అడిగినచో తెలుపరాదని సూచించారు. ఆర్బీఐ అసిస్టెంట్ మేనేజర్లు కలిముద్దీన్, సిద్ధార్థ లు మాట్లాడుతూ డబ్బును ఏ విధంగా అవసరాన్ని బట్టి వాడుకోవాలో తెలిపారు. మీ బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు అవసరం ఉన్నంత వరకే వాడుకోవచ్చు ఆ విధంగా మీరు బ్యాంకు ఆప్షన్‌లో పెట్టుకోవచ్చున్నారు. విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మల్లేష్, శశిధర్, రవికుమార్, శాంతలు బ్యాంకు లలో ఇన్సూరెన్స్ సదుపాయాలపై వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తపై అవగాహన



ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , ఉపసర్పంచ్ హిబాద్ తు ల్ రహిమాన్ , వార్డ్ మెంబర్ సమీ, వైద్య శాఖ పర్యవేక్షణ అధికారి విజయకుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్..

మండల కేంద్రంలోని అంగన్వాడీ ఒకటవ సెంటర్ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.

సమస్యల పరిష్కారం కోసం..

ప్రజలు చైతన్యం కావాలి

• అసెంబ్లీ ఇన్చార్జ్ దిలీప్ ఆచారి

తెలకపల్లి : గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు చైతన్యం కావాలని నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీప్ ఆచారి అన్నారు. గురువారం పల్లె పల్లెకు భాజపా ఇంటింటికీ దిలీప్ అన్న కార్యక్రమాన్ని మండలంలోని వట్టిపల్లి, శివరాంపల్లి తండా, బోడబండ తండాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ దిలీప్ ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అను వివరించి వారిని ప్రజలను చైతన్య పరచడం కోసమే పల్లె పల్లెకు బీజేపీ.. ఇంటింటికీ దిలీప్ అన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి మండల అధ్యక్షుడు నరేంద్ర చారి బిజినపల్లి మండల అధ్యక్షుడు భూషయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నారాయణ చారి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, దోమ తిరుపతి రెడ్డి, శివా రెడ్డి, శ్రీశైలం, కృష్ణయ్య, బిజినపల్లి ఓబీసీ మోర్చా అధ్యక్షులు దాసర్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



నెలాఖరులోగా రుణమాఫీ పూర్తి చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : నెలాఖరులోగా రుణమాఫీ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురు వారం కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్ హ ల్‌లో వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీ 2018 పై సమీక్షించారు. నెలా ఖరు లోగా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 45,112 మంది రైతులకు గాను రూ. 256 కోట్ల రుణమాఫీ వర్తించ నుందని, ఇప్పటి వరకు రూ.131కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ అధికారులు మాఫీ జాబితాని గ్రామాల వారీగా సరిచేసి డబ్బులు జమకాని రైతుల రైతురుణ ఖాతాలోంచి సేవింగ్ ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖ పే అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రైతుల వివరాలు అందు బాటులో పెట్టుకోవాలని సూచించారు. రైతు బీమా లో నిర్లక్ష్యం వహించరాదని. రైతు చనిపోయిన 9 రోజులలో రైతు బీమా అందించాలని వారి నామినీ ఖాతాలో డబ్బు లను జమజే యాలన్నారు. ఉద్యానవన అధికారులతో కలిసి రైతుల ద్వారా డీడీలు కట్టించి ఆయిల్ ఫార్మ్ సాగుపై మొగ్గు చుపెటట్లు చూడాలన్నారు. ఇదివరకే డ్రిప్‌కు డీడీలు అంది ంచిన రైతులకు డ్రిప్‌లను అందించాలన్నారు. ఫర్టీలై జర్ వివరాలను ఈ పాస్‌లో, నిల్వ గల వివరాలలో వ్యత్యా సం ఉండకుండా చూడాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారిజాన్ సుధాకర్, ఉద్యానవన జిల్లా అధి. కారి సాయిబాబా,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొ న్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ..





ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలనే ఉద్యేశ్యంతో పాఠశాలలను మెరుగు పర్చడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. అందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థులకు ఇబ్బం దులు కలగకుండా పాఠశాలలో ఫ్లోరింగ్, విద్యార్థులకు సరిపడా తరగతి గదుల ఏర్పాట్ల పనులను కలెక్టర్ అధికారులతో పరిశీలించారు.పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, పాఠశాలకు వాచ్ మ్యాన్ ను నియమిం చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులుకు సూచించారు. పాటశాల అవరణలో గ్రాస్‌ను ఏర్పాటు చేసి మొక్కలను నాటాలని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాము, రాంచందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బలరాంలు అన్నారు.గురువారం మద్దూరు మండలంలోని వివిధ పాఠశాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాల యం ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిదిలుగా వారు హాజరై మాట్లాడారు. పెంచిన వేతనాలు ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని, మరి మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు భోజనాలు ఎట్లా వడ్డిస్తారని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా వేతనాలు పెంచినట్లు ప్రకటించి రూ.2 వేల వేతనం నేటికి కార్మికుల అకౌంట్లో వేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు, పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేనిచో ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నట్లు హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, వంట గది నిర్మించాలని, వంట పాత్రలు అందివాలని డిమాండ్ చేశారు . మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య , తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్య క్షులు అశోక్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫామ్స్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఈఓ మహమ్మద్ ఘనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, గోవిందమ్మ, లలిత తదితరులతో పాటు 50 మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతు



కోస్గి : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగు దేశం పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి డీ.కే.రాములు ఆధ్వర్యంలో పోస్టు కార్డులతో మద్దతు కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. బాబుకు మద్దతుగా ' మీ పోరాటంలో మేమంతా మీ వెంటే ' అంటూ పోస్ట్ కార్డుల ద్వారా స్థానికంగా ఉన్న మేదావులు , రిటైర్డు ఉద్యోగులు , ప్రజా నాయకులు , వ్యాపారవేత్తలు మహిళలు, విద్యార్థులు , ప్రజలు ఈ పోస్టు కార్డుల్లో తమ అభిప్రాయాలు సేల్ పోన్ నంబర్ రాస్తూ సంతకాలు చేసిన కార్డులను చంద్రబాబు రిమాండ్‌లోఉన్న ,స్నేహా బ్లాక్ సెంట్రల్ జైలు , రాజమహేంద్ర వరం చిరునామాకు పోస్టు కార్డులను పంపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సామల వెంకట ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి అంబదాస్ ,కార్యదర్శి అచ్చుతారెడ్డి ,నాయకులు అమృత రెడ్డి, మోహన్ జీ. మల్లేశ్,వెంకటయ్య , బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను శాశ్విత ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్విత ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ , జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా గురువారం మఖ్తల్ మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న 11 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో ఒంటి మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మా ట్లాడుతూ గత 48 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఏడువేల మంది అంగన్వాడీ ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తుందని పేర్కొన్నారు. బేషరతుగా అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26000 చెల్లించాలని, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేసి తదితర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యువిటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్ల నుంచి 60 సంవత్సరాలకు తగ్గించాలని, వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలన్నారు . పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,సీఐటీయూ జిల్లా నాయకులు , అంగన్వాడీలు మంజుల , నర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. భాగ్యలక్ష్మి, బసవలింగమ్మ, వెంకటమ్మ ఉమాదేవి మణెమ్మ, శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత సేవపై అవగాహన



ఊట్కూర్ : సచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పగిడిమారి గ్రామాన్ని గురువారం ఎంపీడీవో రమేష్ కుమార్ సందర్శించి మహిళా సంఘాల సభ్యుల చేత శ్రమదానం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలందరికీ ఇంటివద్ద తడి చెత్త, పొడి చెత్త ఏ విధంగా వేరు చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అలాగే మండలంలోని అమీన్పూర్ గ్రామాన్ని సందర్శించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయత్ కార్యదర్శులు, ఆయాగ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లింగాకర్షణ భూట్టలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఆవంచ గ్రామంలో రావేప్ విద్యార్థులు గురువారం రైతులకు లింగాకర్షణ భూట్టలపై వేస్ట్ డికంపోసర్ సమగ్ర వ్యవసాయం పై అవగాహణ కల్పించారు. లింగాకార్షణ బుట్టల వాడకంతో పత్తి మిర్చి వరి పొలల్లో రెక్కల పురుగులను అరికట్టవచ్చుని తెలిపారు. అలాగే వేస్ట్ డికంపోసర్ తయారీ విధానం దాని వాడకం గురించి తెలిపారు. 20కేజీ ల బెల్లంను 200 లి నీటిలో కలిపి ఆ మిశ్రమంలో వేస్ట్ డికంపోసర్ బాటిల్ వేసుకోని వారం రోజుల తరువాత జిగురుగా మారిన తరువాత పంటలకు విత్తనశుద్ధికి ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. అనంతరం సమగ్ర వ్యవసాయం వరిలో బాతులు చేపల పెంపకం కోళ్ళ ఫారం మేకలు బర్రెల పెంపకం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఓ సాయిరాం రావేఫ్ విద్యార్థులు మన్విత దీపిక వి దీప్తి దివ్య దీపిక రైతులు సురేందర్ రఘు బాలస్వామి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి : బీఎస్ఎఫ్

కందనూలు : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని బీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ స్ఫూర్తి కళాశాల, గీతాంజలి జూనియర్ కళాశాలలో గురువారం కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కేవలం స్కాలర్షిప్లను నమ్ముకొని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుతున్నారన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వందల వేల మంది తెలంగాణలో ఉండే విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఫీజు రీయిం బర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పేద , మధ్య తరగతి విద్యార్థులు రవాణా చార్జీలు పెరిగి ఇంటి నుంచి కళాశాలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కేజీ నుంచిపీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి కేవలం నోటి మాటలకే పరిమితమైందని అన్నారు. చాలామంది పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సరం కేవలం స్కాలర్షిప్ నమ్ముకొనిపూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం పొందేందుకు వారి పట్టా సర్టిఫికెట్లు అడుగుతే స్కాలర్షిప్ రానందుకు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టం వచ్చినంత డబ్బులు కడితేనే పట్టా సర్టిఫికెట్లు ఇస్తామని ముక్కు పిండి కనీసం పేద విద్యార్థులను కూడా చూడకుండా ఇబ్బంది పెడుతుంటే కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం చూసి చున్నట్లుగా వ్యవహరించడం చాలా దారుణం అన్నారు. అదేవిధంగా ప్రైవేటు యాజమాన్యాలు పేద విద్యార్థులకు ఇబ్బంది పెట్టిన సందర్భంగా వివిధ రకాల విద్యార్థి సంఘాలు సంబంధిత అధికారులకు తెలియజేస్తే కూడా పట్టించుకోకుండా ప్రైవేట్ యాజమాన్యం ఇబ్బంది పెట్టిన కళాశాలలపై కనీసం చర్యలు కూడా తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంతమంది పేద విద్యార్థులు డిగ్రీలు, పీజీలు, వివిధ రకాల వృత్తివిద్య కోర్సులు చదివి కూడా చదివిన చదువుకు చేసే పనికి ఏలాంటి సంబంధం లేకుండా లారీ డ్రైవర్లుగా, లారీ క్లీనర్లుగా వివిధ రకాల వృత్తిలో పనిచేస్తున్నారని అన్నారు. ఒకవైపు నిరుద్యోగులంతా ఉద్యోగాలు లేక ఒక పూటతిని మరో పూట పస్తులు ఉండి ఇబ్బంది పడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ అని చెప్పడం చాలా దారుణం అని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద విద్యార్థుల పట్ల ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేనిచో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన కళావేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, బీఎస్ఎఫ్ నాయకులు ఎం సురేష్, చందు, శివశంకర్, నాగార్జున, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

కల్వకుర్తి : క్రీడలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా క్రీడలను గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతి క్రీడాకారుడు మొదటి బహుమతి కోసం క్రీడలలో పోటీ పడాలని చివరకు రెండవ బహుమతి అయిన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

